తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



## తిరుచానూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మోనిక



తిరుపతి రూరల్, జూలై 17(ప్రభాతవార్త): తిరుచానూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా దుర్గసముద్రంకు చెందిన ఊరువిండి మోనిక నియమతులయ్యారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన మార్కెట్ యార్డ్‌కు చైర్మన్‌గా నియమితులైన మోనికను పలువురు టిడిపి నాయకులు అభినందనలు తెలిపారు. మోనిక భర్త సీనియర్ టిడిపి నాయకులు ఊరువిండి మునిశేఖర్ పార్టీలో అత్యంత క్రియా శీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. తిరుపతి రూరల్ మండలంలో ఎమ్మెల్యే పులివర్తి నాని గెలుపునకు, అత్యధిక మెజార్టీ సాధించుటకు కృషి చేశారు. మునిశేఖర్ దుర్గ సముద్రం గ్రామపంచాయతీ ఎంపీటీసీ సభ్యులుగా విశిష్ట సేవలందించారు. ఆయన సేవలు గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం సతీమణికి తిరుచానూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## 1.86ఎకరాల విస్తీర్ణంలో ఐఓసి గ్యాస్ ప్లాంట్

### -ఆర్నెలల్లో పూర్తిస్థాయిలో వినియోగంలోకి



తిరుమల, జూలై 17ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల లడ్డూప్రసాదాల తయారీతో బాటు అన్నప్రసాదాల తయారీకి అవసరమైన గ్యాస్‌ను నిరంతరాయంగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఐఓసి గ్యాస్‌ప్లాంట్ ఏర్పాటుచేస్తోంది. ఇందుకోసం ఔటర్‌రింగురోడ్డులో బాటగంగమ్మ ఆలయానికి సమీపంలో 1.86ఎకరాల విస్తీర్ణంలో గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఐఓసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీష్‌కుమార్ భూమిపూజ చేశారు. డంపింగ్ యార్డుప్రాంతంలో 12.05కోట్ల రూపాయలతో బయోగ్యాస్‌ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు.

### భూతకి వాహనంపై

## స్కందుని రాజసం



శ్రీకాళహస్తి. జూలై 17 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన చెంగల్వరాయ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి భూతకి వాహనంపై వల్లిదేవసేన సమేత స్కందుడు భక్తులకు దర్శనమి చ్చారు. ఆలయంలోని అలంకారమండపంలో వల్లిదేవసేన సమేత స్కందుని చక్కగా అలంకరిం చారు. బోయిలు మోసు కుంటూ శివయ్య గోపురం, రాజగోపురం నుంచి వాహానాల మండపం వరకు తీసుకొచ్చి భూతకీ వాహనంపై ప్రతిష్టించారు. అక్కడ పూజలు జరిపి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ధపేదార్ రాజా వారి సిబ్బంది వెంటరాగా గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. నాలుగు మాడావీధుల్లో ఇంటింటికి స్వామి అమ్మవార్లకు భక్తులు హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అనుబంధ ఆలయం అయిన కుమారస్వామి కొండపై ఈ నెల 19 నుంచి ప్రధాన ఉత్సవాలు ప్రారంభమౌతాయి. ఈ నెల 19భరణి, 20న ఆడికృత్తిక నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో మరోసారి మెరిసిన తిరుపతి

### రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న మేయర్, కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, జూలై 17ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ఏటా ప్రతిష్టాత్మకంగా అందించే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుకు తిరుపతి నగరపాలక సంస్థ ఎంపికయ్యింది. గురువారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ లతో కలసి తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య లు అవార్డును అందుకున్నారు. మూడు లక్షల జనాభా కేటగిరీలో తిరుపతి నగర నగరపాలక సంస్థ సూపర్ స్వచ్ఛ లీగ్ ను కైవశం చేసుకుంది. పరిశుభ్రమైన పరిసరాల ద్వారా ఆరోగ్యకర సమాజం సాధించే లక్ష్యంతో ప్రధాని మోదీ రూపొందించిన స్వచ్ఛ భారత్ విప్లవం కొనసా గుతోంది. ఏటా స్వచ్ఛ సర్వేక్షణ్ పేరుతో అవార్డులను ప్రకటిస్తూ మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ అవార్డుకు ఎంపిక కావడం పట్ల మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్యతో పాటు పలువురు నగర ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. మేయర్, కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థలోని అధికారుల నుండి కింది స్థాయి సిబ్బంది, నగర ప్రజల తో పాటు ప్రజా ప్రతినిధుల సహకారంతోనే ఈ అవార్డు సాధించగలిగామని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించగలుగుతామని ధీమా వారు వ్యక్తం చేశారు.

## చిత్తూరుకు స్వచ్ఛ సర్వేక్షణ్-2024 జిఎఫ్‌సిలో స్టార్ రేటింగ్

### జాతీయ స్థాయిలో 273వ ర్యాంకు- రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు

చిత్తూరు, జూలై 17 ప్రభాతవార్త: స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకు కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు సాధించి సత్తా చాటింది. గార్బేజ్ ఫ్రీ సిటీ(జిఎఫ్‌సి)లో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ మొదటి స్టార్ రేటింగ్ సాధించింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2024 ఫలితాలను కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ఈ ఫలితాల్లో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ స్థాయిలో 273వ ర్యాంకు సాధించినట్లు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ తెలిపారు. గార్బేజ్ ఫ్రీ సిటీ విభాగంలో సింగిల్ స్టార్ రేటింగ్, ఓడిఎఫ్ ప్లస్ సర్టిఫికేట్లను చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ సాధించింది. 1-10 లక్షల జనాభా కేటగిరిలో జాతీయ స్థాయిలో 824 నగరాలతో పోటీ పడుతూ చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ 273 ర్యాంకును సాధించింది. రాష్ట్ర స్థాయిలో చిత్తూరు నగరం 67 నగరాలతో పోటీ పడుతూ 8వ ర్యాంకు దక్కించుకుంది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో గత ఏడాది 446 నగరాలు పోటీ పడగా ఈ ఏడాది ఏకంగా 824 నగరాలు పోటీ పడ్డాయి. జనాభా పరంగా మనకంటే ఎక్కువ జనాభా వున్న నగరాలతో ధీటుగా పోటీపడిన చిత్తూరు నగరం పారిశుధ్యం, ఇంటింటి తడి, పొడి చెత్త సేకరణ, డంపింగ్ యార్డు నిర్వహణ, ఓడిఎఫ్ ప్లస్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ కేటగిరిల్లో గతంలో కంటే మెరుగైన మార్కులు సాధించింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో మెరుగైన ఫలితాలు సాధించడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బందికి, సహకరించిన ప్రజలకు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో ఆరుగురు డిఎస్పీలకు పదోన్నతి

### ఏఎస్పీ ప్యానల్ జాబితా సిద్ధం

తిరుపతి, జూలై 17ప్రభాతవార్త: తిరుపతిజిల్లాలో పోలీస్‌శాఖలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న పలువురు డిఎస్పీలకు ఏఎస్పీలుగా పదోన్నతి కల్పించే జాబితా సిద్ధమైంది. 2024-25 ఈ జాబితా ప్యానల్ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. డిజిపి హరీష్‌కుమార్ గుప్త డిఎస్పీల పదోన్నతి జాబితా నివేదికలు సిద్ధంచేసి త్వరలోనే వీరికి పోస్టింగ్‌లు ఇచ్చేలా ఉత్తర్వులు వెలువడించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 61మంది డిఎస్పీలు ఏఎస్పీలుగా పదోన్నతికి అర్హుల ప్యానల్‌కు సిద్ధమై ఉత్తర్వులు వెలువడించారు. వీరిలో తిరుపతిజిల్లాకు చెందిన ఆరుగురు డిఎస్పీలు ఏఎస్పీలుగా త్వరలోనే బాధ్య తలు చేపట్టనున్నారు. తిరుపతి సిఐడి విభాగంలో డిఎస్పీ ఎ.పద్మలత, ఏసిబి డిఎస్పీ వై.జెర్సీప్రశాంతి, మహిళ స్టేషన్ డిఎస్పీ ఎం.శ్రీలత, తిరుపతి పిటిసి డిఎస్పీ షానుషేక్, తిరుపతి డిఎస్ఆర్‌పి డిఎస్పీ ఎస్ఆర్‌సి హర్షిత, పిటిసి డిఎస్పీ ఎం.రాజ గోపాల్ రెడ్డితో బాటు గతంలో తిరుపతి నగర డిఎస్పీగా పనిచేస్తూ డిజిపి కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉన్న జొన్నలగడ్డ వెంకటనారాయణ పదోన్నతి పొందనున్నారు. వీరేగాక గతంలో తిరుపతిజిల్లాలో డిఎస్పీలుగా పనిచేసి ప్రస్తుతం ఇంటెలిజెన్స్ విభాగం (సిఎంఓలో) ఉన్న టిడి యశ్వంత్, నెల్లూరు డిఎస్‌పిఆర్‌లో ఉన్న డిఎస్పీ జి.మురళీధర్, విజయనగరం పిటిసిలో డిఎస్పీగా ఉన్న పి.శ్రీకాంత్ ఏఎస్పీలుగా పదోన్నతి పొందనున్నారు.

## రైతులకు వెన్నుదన్ను యువతకు ఉపాధి

### బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి, జూలై 17ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడు మండల కేంద్రంలో తిరుపతి ఐఐటిని 2014లో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సాయంతో ప్రారంభించగా నేడు అదే వ్యవస్థలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఫలసాయానిచ్చే పంటల రైతులకు ప్రాసెసింగ్‌యూనిట్‌ను ప్రారంభించటం తన అదృష్టమని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం తిరుపతి ఐఐటి ఆవరణలో రూ.3.75 కోట్ల వ్యయంతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభోత్సవానికి జ్యోతి ప్రజ్వాలన చేసిన సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఏర్పేడు మండలాన్ని విద్యాహబ్‌గా తీర్చిదిద్దటానికితాము కట్టుబడి ఉన్నామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా మామిడి, టమోటా, జామ పండించే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సుధీర్‌రెడ్డి వివరించారు. శ్రీకాళహస్తి, పుత్తూరు మామిడి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అంతేకాక స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి ఉంటుందన్నారు. ఇక్కడ కోల్ట్ స్టోరేజ్ గోదాములను కూడా ఏర్పాటు చేస్తామని సుధీర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ పరిశ్రమను కేంద్ర మంత్రి పాశ్వాన్ చిరాగ్ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించటం అభినందనీయం అన్నారు.

**జాతీయస్థాయిలో గుర్తింపు . . .**

తిరుపతి ఐఐటికి కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో పేరెన్నిక గన్న ఐఐటిలతో పాటు గుర్తించి మంజూరౌతున్న ప్రాజెక్టులలో అవకాశం కల్పిస్తుందనిడైరెక్టర్ పో.కె.యస్ సత్యనారాయణ అన్నారు. ఎన్నో సెమినార్ల నిర్వహాణకు అవకాశం కల్పిస్తున్నారు. నిధుల మంజూరులో ప్రాధాన్యత కల్పిస్తున్నారను. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 76 కేంద్రాల్లో 'ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లను ' ఏర్పాటుకు అనుమతించింది. ఇందుకు కేంద్రం రూ.2059కోట్లు కేటాయించింది. ఇందులో తిరుపతి ఐఐటికి కూడా అవకాశం కల్పించింది. కేంద్ర ప్రకటిస్తున్న ప్రాజెక్టులను సాధించుకోవటంలోనూ, అనతి కాలంలోనే ఓ చక్కటి ప్రపంచంగా తిరుపతి ఐఐటిని తీర్చి దిద్దుతున్నాయని డైరెక్టర్ అన్నారు..' ప్రభు త్వం మంజూరు చేసే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్' సాధనకు ఐఐ టిలో రసాయనిక ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ కే.యస్.యం. రామారావు చొరవను డైరెక్టర్ పొ.సత్యనారాయణ అభినందించారు. ప్రాజెక్టును తయారు చేసి కేంద్రం నుంచి అనుమతి సాధించటంలో రామారావు కృచేసామన్నారు. చేయనున్నారు.

### వైభవంగా కోదండరాముని

## పుష్పపల్లకి సేవ

### -కిక్కిరిసిన భక్తజనం



తవణంపల్లె, జూలై 17 ప్రభాతవార్త: మండలంలోని టి.పుత్తూరు గ్రామంలో వెలసిన శ్రీకోదండరాముల వారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీసీతా లక్ష్మణ సమేతుడైన కోదండరాముడు పుష్పపల్లకిపై టి.పుత్తూరు గ్రామ పురవీధులలో విహరిస్తూ భక్తులకు వీనుల విందు చేశారు. ఆలయంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా స్వామివారికి గురువారం పుష్పపల్లకి సేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి టి.పుత్తూరు యూత్ ఉభయదా రులుగా వ్యవహరించారు. ఈసందర్భంగా ఉదయం తిరుమంజనం, పాలాభిషేకం నిర్వహించగా సాయంత్రం ఊ ంజల్‌సేవ నిర్వహించారు. అలాగే రాత్రి శ్రీసీతా లక్ష్మణ సమేతుడైన శ్రీకోదండరాముడు సర్వాలంకృతుడై అర్చక స్వాముల పూజలందుకున్న అనంతరం రంగురంగుల విద్యుద్దీపాలు, వివిధరకాల పరిమళ పుష్పాలతో భారీ ఎత్తున ఏర్పాటు చేసి మిరమిట్లు గొలిపే రీతిలో దేధీప్యమానంగా అలంకరించిన పుష్పపల్లకిపై అధిరోహించి మంగళవాయిద్యాలు, పలురకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ టి.పుత్తూరు గ్రామ పురవీధులగుండా ఊరేగుతూ భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈఉత్సవాన్ని తిలకించడానికి వచ్చిన అశేష భక్తజనం నారికేళ కర్పూర హారతులతో స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర ్మకర్త పి.సిద్దేశ్వరరెడ్డి, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు.. మాడుతున్న మామిడి చెట్లు

### -అవస్థల్లో అన్నదాతలు



వెంకటగిరిరూరల్, జూలై 17 ప్రభాతవార్త: గత కొద్ది వారాలుగా ఉష్ణోగ్రత స్థాయి అధికంగా ఉండటంతో ఉద్యన వన పంటలు ఎండు ముఖం పడుతున్నాయి. భూగర్భ జలాలు అడిగంటి పోవడం ఒక కారణం అయితే కరెంట్ కోత ఉండటం మరోక కారణం తీర మామిడి మొక్కలు ఎండిపోవడంతో అన్నదాతలు అవేదన వ్యక్తం చేస్తున్నరు. వెంకటగిరి సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయం తరువాత అధికంగా రైతులు ఉద్యన వన సాగు పై మక్కువ చూపతున్నారు. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండాలల్లో జాతీయ గ్రామీణ ఉపాది హామీ ద్వారా వేచిన మామిడి మొక్కలు 40 శాతం వరకు పూర్తి స్థాయిలో ఎండిపోయినట్లు బాదితులు వాపోతున్నారు. ఒక వేళ మెటర్లు ద్వారా మామిడి మొక్కలను నీళ్ళు పెట్టలన్న కరెంట్ కోత ఉండటంతో రైతులు చేతికి వచ్చిన సాగును సైతం వదిలివేస్తున్నరు. అధిక వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి రైతులు తీవ్రంగా నష్ట పోతున్నమని అంటున్నారు. అదేవిధంగా నిమ్మ సాగులో కూడా అధికం చెట్లు ఎండిపోతున్నయని అన్నాదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఎడాది కంటే ఈ ఎడాది ఉష్ణోగ్రతలు అధికంగా ఉండంతో ఉద్యన వన సాగులో దిగుబడులు సైతం పూర్తి పడిపోవడంతో పాటు ధరలు కూడా అనుకున్నంతగా లేక పోవడంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. దీంతో రైతులు వ్యవసాయ సాగు పై ఆసక్తి చూపాడనికి వెనుకాడుతున్నారు. ప్రభుత్వం రైతులను అన్ని విదాల అదుకోవాలని అన్నాదాతలు కోరుతున్నారు.

## మార్గదర్శిలు సత్వరం రిజిస్టర్

### - సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం - కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం

చిత్తూరు, జులై 17 ప్రభాతవార్త: పి4 కార్యక్రమం కింద పేదలను దత్తత తీసుకోవడానికి మార్గదర్శిలను గుర్తించి వెంటనే రిజిస్టర్ చేయించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్ సుమిత్‌కుమార్ గురువారం నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలతో పి4, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ రేపు శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యంను అంతమొందిద్దాం అనే నినాదంతో కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రతి గ్రామం, వార్డు, మండల స్థాయిలో సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని, మున్సిపల్ కమీషనర్లు అందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో నెల రోజుల పాటు పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.

## బోరు భారమాయే:పథకం దాహం తీర్చదాయే!

### బోనుపల్లిలో దాహం . . . దాహం

తొట్టంబేడు, జూలై 17 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలంలో పలు గ్రామాల్లో మంచినీటి సమస్య చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో బోనుపల్లి గ్రామంలో మంచినీటి కోసం మైళ్ళ దూరం నడిచి వెళ్ళాల్సిన దుస్థితి ఉంది. గ్రామంలో ఏర్పాటు చేసిన బోరుల్లో ఒకటి పని చేయకపోగా లక్షలు వెచ్చించి నిర్మించిన రక్షిణ నీటి పథకం ప్రజల దాహార్తి తీర్చదాయే. దాంతో బోనుపల్లిలో దాహం దాహం అంటూ ప్రజలు రోదిస్తున్నారు. గ్రామంలో సుమారు 50 కుటుంబాలు నివాసముంటున్నారు. అయితే గ్రామంలో సమస్యల గురించి నాయకులు పై పై మాటలు తప్ప సమస్యలను పరిష్కరించటం లేదని వాపోతున్నారు. ఈ గ్రామానికి విద్యుత్ సమస్య ఓ శాపంగా మారిందని మూడు బోర్లు ఉంటే బాగా నీరువచ్చే బోరు చేతులెత్తేసిందని ఇక వాటర్‌ట్యాంక్ నిర్మించారు. కానీ ప్రారంభించలేదని ఇదో దిష్టిబొమ్మలా మారిందని గ్రామస్థులు వేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవి కాలం మంచినీటి కోసం తహతహ దీనికి తోడు ఉన్న వనరులను కూడా సక్రమంగా వినియోగించే పరిస్థితి లేకపోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని వాపోతున్నారు. మంచినీటి కోసం రెండు మూడు కిలో మీటర్లు నడచి వెళ్ళాలంటే ఎండల్లో శోష తప్పు తుందన్నారు. ఇటీవల ఇక్కడ తొలి అడుగు కార్యక్రమాల్లో గ్రామ నాయకుడు ఇక్కడి సమస్యల గురించి వివరించకపోవటంపై గ్రామస్తుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. ఇక్కడ నీటి సరఫరాకు ఉపయోగించే విద్యుత్‌మోటార్‌కు త్రీఫేజ్ కనెక్షన్ ఉందని ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మాత్రమే విద్యుత్ శాఖ అధికారులు అనుమతిస్తున్నారని తరువాత మంచినీటి కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా ఉందన్నారు. ఇక్కడ రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేసారు. అయితే ట్యాంకు నుంచి గ్రామంలోకి పైపులు సక్రమంగా ఏర్పాటు చేయక పోవటంతో నీటి సరఫరాకు అంతరాయంగా మారిందని గ్రామస్తులు వివరించారు. కొంత మంది పంచాయతీ నుంచి కొళాయిలో కూడా నీరు సక్రమంగా రావటంలేదు. ఒక వేళ కొళాయిల్లో నిరు వచ్చిన ఎర్రగా వస్తుందని వివరించారు. మండల నాయకులు గ్రామానికి చెందిన అధికారులు స్పందించి మంచినీటి దాహార్తిని తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. తొలి అడుగులో వచ్చిన నాయకులకు గ్రామ నాయకుడు మంచినీటి సమస్యను వివరించి ఉంటే పరిష్కరించబడేదని అభిప్రాయపడుతున్నారు.



దిష్టిబొమ్మగా మారిన వాటర్ ట్యాంక్

## ఎమ్మెల్యే భానుప్రకాశ్‌పై చర్య తీసుకోండి

### మాజీ మంత్రి రోజా



పుత్తూరు (నగరి), జూలై 17 ప్రభాతవార్త : సభ్య సమాజం తలదించుకునేలా తనను కించపరుస్తూ బహిరంగంగా అసభ్య ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్‌పై చర్యలు తీసుకోవాలని నగరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విక్రమ్‌కు మాజీ మంత్రి రోజా గురువారం ఫిర్యాదు చేశారు. ఇటీవల నగరిలో రూ. 2000 ఇస్తే ఏమైనా చేస్తుందని, రూ. 2000 కోట్లు సంపాదించిందని, వ్యాంప్ అని తనను కామెంట్ చేశారన్నారు. గతంలో కూడా సంసారికి, వ్యభిచారికి తేడా వుంది గుర్తు పెట్టుకో...నువ్వు సంసారి అనుకోకు అని తనను ఉద్దేశించి నీచంగా మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతే కాకుండా కొండలు, గుట్టలు, చెరువులు మింగేసిందని, తన కుటుంబ సభ్యులను కూడా హేళనగా మాట్లాడారని తెలిపారు. ఒక మహిళ అని చూడకుండా నగరిలో ఒక పిచ్చిది వుందని తనను ఉద్దేశించి మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళుతూ తన కుటుంబ గౌరవానికి మంటకలుపుతున్నారని తెలిపారు. తాను ఇచ్చిన ఫిర్యాదును విచారించి ఎమ్మెల్యేపై చర్య తీసుకోవాలని కోరారు.

## ప్రజాసేవకే జీవితం అంకితం: ఎమ్మెల్యే



వెంకటగిరి జులై 17 ప్రభాతవార్త : ప్రజాసేవకే తన జీవితం అంకితం అని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. నియోజకవర్గం ప్రజలు చేసిన మేలును ఎన్నటికీ మరువలేమని, నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ జి నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రమణయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, నాయకులు మస్తాన్ నాయుడు, దాసరి రాజగోపాల్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, ఆనంద్, సత్యనారాయణ, శ్రీరాములు నాయుడు, తోట రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## పిఎసిఎస్ చైర్‌పర్సన్ దువ్వూరు



చిల్లకూరు, జులై 17 ప్రభాతవార్త: మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెద్దల దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి తిప్పగుంటపాలెం పిఎసిఎస్‌గా ఎన్నికైన శుభ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, తానంక నానాజీ సహకారంతో పార్టీలో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పదవి రావడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తోనుకుమాల సర్పంచ్ తిప్పిరెడ్డి, మండల బిసి నాయకులు మేకల కుమార్, ఉప సర్పంచ్ భాస్కర్, కోలాల మణి పాల్గొన్నారు.

## మోసానికి మారుపేరు చంద్రబాబు : కిలివేటి



దొరవారి సత్రం, జులై 17 ప్రభాతవార్త : చంద్రబాబు అంటే మోసం, వంచన, దగా అని వైఎస్సార్ సీపీ సూళ్లూరుపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విమర్శించారు. దొరవారి సత్రం మండలంలోని బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ మాట్లాడుతూ అబద్ధాలు చెప్పడం, బూటకపు హామీలు ఇవ్వడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పంపిణీ చేసిన బాండ్లలో ఉన్న హామీలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలకు బాబు చేస్తున్న మోసాలను గ్రామ స్థాయి నుంచి ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు త్వరలో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వేణుంబాక మునస్వామి నాయుడు సురేష్ రెడ్డి వైఎస్సార్, కార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు..

## రాజీలేని పోరాటం చేయడమే ఏఐటియుసి లక్ష్యం

- ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి - కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయం - సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ - ఏఐటియుసిలోకి మున్సిపల్ కార్మికులు చేరిక



గూడూరు, జులై 17 ప్రభాతవార్త : గూడూరు రాజీలేని పోరాటమే ఏఐటియుసి లక్ష్యమని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సివిసి పార్క్ నందు ఏఐటియుసిలోకి గూడూరు పురపాలక సంఘంలో పనిచేస్తున్న 50 మంది మున్సిపల్ కార్మికులు చేరారు. ఈ కార్యక్రమానికి రాఘవులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్మికులకు అండగా ఎల్లప్పుడూ ఏఐటియుసి ఉంటుందన్నారు. పోరాటాలతో మన హక్కులను సాధించుకుందామని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్మికులను కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఉదయ్, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సివిఆర్ కుమార్, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సివిఎల్, ఇన్సాఫ్ నాయకులు జమాల్ యాకోబు, వెంకటకృష్ణ, కొండయ్య, గోపి, ప్రసాద్, ఆటో యూనియన్ జిల్లా నాయకులు శ్రీనివాసులు, 50 మంది మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా రవీంద్రనాథ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం



కోట, జులై 17 ప్రభాతవార్త : మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్‌పర్సన్‌గా జరుగుమల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉచ్చూరు రవీంద్రనాథ్‌రెడ్డి గురువారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. కొత్తపాలెం సొసైటీ కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో సొసైటీ చైర్మన్ పదవి అప్పగించిన గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌కు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. సొసైటీ పరిధిలో అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణాలు అందజేస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో గూడూరు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో ఎమ్మెల్యే సునీల్‌కు అభివృద్ధి పనులు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జలసంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్‌రెడ్డి, పెనుబోలు శ్యాంప్రసాద్‌రెడ్డి, సిఇఓ గోపి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన సుబ్రహ్మణ్యస్వామి ఆడి కృత్తిక మహోత్సవాలు



వెంకటగిరి, జులై 17 ప్రభాతవార్త : వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆడికృత్తిక మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు గణపతి పూజ హోమము, గురుదక్షిణామూర్తి స్వామివారికి సకల అభిషేకములు విశేష అలంకరణ చేశారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వినియోగం కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నాగేశ్వర శర్మ, ఆర్గనైజర్స్ కుసుమ రమేష్, గొల్లగుంట రాము, భీమవరం సురేంద్రబాబు, బీరం సోమశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

## గిరిజన దంపతులు అదృశ్యం!



గూడూరు, జులై 17 ప్రభాతవార్త: మండలం నెల్లటూరుకు చెందిన గిరిజన దంపతులు అదృశ్యమైనారు. ఏకొల్లు మునేయ్య, రమణమ్మ దంపతులు రెండు వారాలుగా కనిపించడం లేదని బంధువులు తెలిపారు. గూడూరు కోర్టు సెంటర్లో సిమెంట్ వరల దుకాణంలో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు రెండు వారాల క్రితం వారిని తీసుకొని వెళ్ళినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు పలు దగ్గర్ల విచారించిన ఫలితం లేకపోయింది. ఈ నేపద్యంలో వారి ఆచూకీ తెలిసినవారు 9494288809 ఫోన్ నెంబర్‌కు సమాచారం అందివ్వాలని బంధువులు కోరుతున్నారు.

## సిద్ధవరం సొసైటీ చైర్మన్‌గా కోటేశ్వరరెడ్డి ప్రమాణ స్వీకారం



కోట, జులై 17 ప్రభాతవార్త : సిద్ధవరం సొసైటీ చైర్మన్‌గా పాదర్తి కోటేశ్వరరెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మార్ట్‌గేజ్ లోన్లకు సంబంధించి సంఘ సభ్యునికి రూ.3 లక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కోట వాసు, కర్లపూడి మల్లేశ్వరి, సిఇఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి



వెంకటగిరి, జులై 17 ప్రభాతవార్త: కేవలం ఆరోపణలతోనే 1992వ సంవత్సరంలో అప్పటి సీఎం నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారని వైసీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కోరుకొండ రామకృష్ణ తనపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తానని చెప్పడం ఆశాస్పదం అన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సిన అవసరం లేదని ప్రజలకు సేవ చేస్తే చాలు అన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో మట్టి మాఫియా, భూకబ్జాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఇవన్నీ ప్రజలకు తెలుసని ప్రత్యేకంగా నిరూపించాల్సిన అవసరం లేదన్నారు. ఎన్.బి.కె.ఆర్ కాలేజీలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసేందుకు దరఖాస్తు చేయగా సొంత కాలేజీకి మెడికల్ కాలేజీ ఇప్పించాలని అప్పట్లో ఆరోపణలు వచ్చాయని. జనార్ధన్ రెడ్డి సీఎం పదవి మొదటి రాజీనామా చేసి అనంతరం హైకోర్టుకు వెళ్లి తన నిజాయితీని నిరూపించుకున్నారని తెలిపారు.ఆయన వెంట వైసీపీ నాయకులు ప్రసాద్ రెడ్డి, దశరథ రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రోటరీ క్లబ్ నూతన కమిటీ ప్రధానోత్సవ కార్యక్రమం




గూడూరు, జులై 17 ప్రభాతవార్త: పట్టణంలోని రోటరీ భవనంలో రోటరీ వెస్ట్ క్లబ్ నూతన కమిటీ ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ బొమ్మిరెడ్డి సురేంద్ర రెడ్డి ప్రతినిధులచే ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఉన్న రోటరీ భవనంలో బుధవారం సాయంత్రం రోటరీ వెస్ట్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. కమిటీ నూతన అధ్యక్షుడిగా దువ్వూరు విజయ భాస్కర్ రెడ్డి, కార్యదర్శిగా కందాటి రాఘవ రెడ్డి ఎంపికయ్యారు. దీంతో డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ బొమ్మిరెడ్డి సురేంద్ర రెడ్డి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఇంజినీరింగ్ చదువుతున్న పేద విద్యార్థికి నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్టు అధినేత శ్రీ లక్ష్మి, పీఎం రావు రెండు లక్షలా పదహారు వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మునిగిరీష్, డాక్టర్లు జనార్దన్ రెడ్డి, రోహిణి, అసిస్టెంట్ గవర్నర్ రామ స్వరూప్, నాశిన నాగులు, గిరిబాబు, వాసు గౌడ్, ఎల్లసిరి గోపాల్ రెడ్డి, శ్రీకంటి రామ్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కోటలో సుపరిపాలన తొలి అడుగు



కోట, జులై 17 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. గురువారం కోట పంచాయతీ పరిధిలోని నార్త్ గిరిజన కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లలో అన్ని రంగాల్లోను విధ్వంసం వాటిల్లిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన దక్షత వలన రాష్ట్రంలో విధ్వంసం నుంచి వికాసం వైపు పరుగులు తీస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి షంషుద్దీన్, దారా సురేష్, నౌషాద్, కిరణ్, టిడిపి అధికార ప్రతినిధి కోటేశ్వరరావు, మహిళా నాయకులు సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



చిల్లకూరు, జులై 17 ప్రభాతవార్త : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముత్యాలపాడు ఉపకేంద్రంలోని పాలిచర్లవారి పాళెం గ్రామంలో టీనేజ్ వివాహాలు, టీనేజ్ గర్భములు గురించి అవగాహన సదస్సును వైద్యాధికారి డాక్టర్ తేజస్విని, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.డి.పి.ఓ మహబూబీ గూడూరు వారు పర్యవేక్షకులు రవికుమార్, రేణుకమ్మ, అన్నపూర్ణమ్మ, పిఎస్ దివ్య, పిహెచ్ఓ ప్రత్యూష, జ్యోతి ఆరోగ్య కార్యాకర్త, షాకీర, కృష్ణమ్మ అంగన్వాడీ టీచర్లు, జరీనా, హరిత, లక్ష్మి, ఆశా కార్యాకర్తలు పాల్గొని కార్యక్రమంకు విచ్చేసిన పేరెంట్స్‌కు, టీనేజ్ దంపతులకు, నాయకులకు తక్కువ వయసులో వివాహాలు చేయడం వలన గర్భిణీ సమయంలో వచ్చే ఆరోగ్య సమస్యలు గురించి, టీనేజ్ లో గర్భం రాకుండా తాత్కాలిక పద్ధతులు గురించి, టీనేజ్ పిల్లలకు వివాహం చేయడం చట్టరీత్య నేరం గురించి అవగాహన కల్పించారు.

## మేనకూరులో ఎమ్మెల్యే ఘనస్వాగతం



నాయుడుపేట, జులై 17 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలిఅడగు కార్యక్రమంలో పాల్గొనేందుకు మేనకూరుకు వచ్చిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి తెదేపా నాయకుడు కట్టా వెంకటరమణారెడ్డి స్థానిక నాయకులతో కలిసి గురువారం ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా శాసనసభ్యులు నెలవల విజయశ్రీ, మాజీఎంపి నెలవల సుబ్రమణ్యంలకు టిడిపి నాయకుడు కట్టా వెంకటరమణారెడ్డి శాలువాలు కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతిరెడ్డి, నల్లు కస్తురయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



నాయుడుపేట, జులై 17 ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సూళ్ళూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ అన్నారు. ఆమె గురువారం సుపరిపాలనలో తొలి అడుగులో బాగంగా నాయుడుపేట మండలంలోని మేనకూరు, భీమవరం, ద్వారకాపురం తదితర గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వం పేదప్రజల అభివృద్ధే కోసం చేపడుతున్న పలుసంక్షేమ పథకాలను తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేదప్రజల అభివృద్ధే కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీఎంపి నెలవల సుబ్రమణ్యం, మండలపార్టీ అధ్యక్షుడు సన్నారెడ్డి చంద్రారెడ్డి, మాజీజడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరామ్‌ప్రసాద్, కట్టా వెంకటరమణారెడ్డి, సంచి క్రిష్ణయ్య, చిట్టేటి చెంచ్చయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు, అబిమానులు ఉన్నారు.

## నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటాం

- ఎమ్మెల్సీలు మేరిగ మురళీ, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు



గూడూరు, జులై 17 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలో అభివృద్ధి విషయం శూన్యమని జిల్లా అధ్యక్షులు ప్రస్తుత ఎమ్మెల్సీలు మేరిగ మురళీ, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు అన్నారు. గురువారం కోడూరు పట్టణంలోని సిఆర్ రెడ్డి కళ్యాణ మండపం నందు నియోజకవర్గంలోని సమన్వయకర్తలు పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గూడూరులో ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల తర్వాత ఆయన ముఖ్యమంత్రి అది ఒక మహా గ్రంథంతో సన్మానం మనందరం ఏ విధంగా ఆరాధిస్తామో కురాన్‌ను బైబిల్‌ను ఏ విధంగా ఆరాధిస్తామో ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజాస్వామ్యంలో ఆ విధంగా ఎన్నికల భావించాల్సినటువంటి అవసరం ఉంది అనేటువంటి భావనతో జగన్మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి ప్రతి వాగ్దానాన్ని ముఖ్యమంత్రి అయిన మరుసటి రోజు నుంచి తప్పకుండా ఈ రాష్ట్ర ప్రజానీకానికి అమలు చేసినటువంటి ఘనత భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని మనవి చేస్తున్నాను జగన్మోహన్ రెడ్డి చేసినటువంటి ఎన్నికల వాగ్దానాల కన్నా మెండుగ చంద్రబాబు నాయుడు ప్రజల ముందుకు వచ్చి ఎన్నికలకు ముందుగా వాగ్దానాలు చేశాడు అని చెప్పి దానికి పేరు మార్చి తల్లికి వందనమైనటువంటి పేరుతో ముందుకు వచ్చాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మేరగా మురళీ, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసి ఊటుకూరు యామిని, ఎంపీపీ బుదురు గురవయ్య, నాయకులు నేదరమల్లి రాంకుమార్ రెడ్డి, కొడవలూరు ధనంజయరెడ్డి, భక్తవత్సలరెడ్డి, చేవూరు విజయ మోహన్‌రెడ్డి, ఎలసరి గోపాల్‌రెడ్డి, ఆనం విజయకుమార్ రెడ్డి, బత్తిని విజయ్ కుమార్, బొమ్మిడి శ్రీనివాసులు, కోటేశ్వర్‌రెడ్డి, కొండూరు సునీల్ కుమార్‌రెడ్డి, యద్దల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల ధర్నా




సూళ్లూరుపేట, జులై 17 ప్రభాతవార్త: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త పారిశుధ్య కార్మికుల సమ్మెలో భాగంగా రెండో రోజు సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తప్పెట్ల కళాకారుల సంఘం నాయకులు కెవి మునెయ్య, జిల్లా నాయకులు ప్రభాకర్ తమ సంఘాల తరపున మున్సిపల్ కార్మికులకు పూర్తి మద్దతు తెలియజేశారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చాలీచాలని జీతాలతో కుటుంబాలు పోషించుకోవడం దుర్భరంగా మారిందన్నారు. రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. గత సమ్మెకాలంలో చేసిన ఒప్పందాలకు జిఓ రూపంలో విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రియాజ్, సుధాకర్‌రావు, కె.సాంబశివయ్య, లక్ష్మయ్య, పద్మనాభయ్య, అక్బర్‌బాషా, మున్సిపల్ కార్మికసంఘు నాయకులు వెంకటరత్నం, రామయ్య, చిన్నయ్య, కరీం, మురళీ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మాకు ప్రాణహానీ ఉంది... రక్షణ కల్పించండి!

### హత్యకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి సంబంధం లేదు - రాయుడి సోదరి కీర్తన



శ్రీకాళహస్తి రూరల్, జూలై 17 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ జనసేన ఇన్‌చార్జి వినూత కోట వల్ల తమకు ప్రాణహాని ఉందని తమకు రక్షణ కల్పించాలని ఇటీవల హత్యకు గురైన శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసంపాళెం పాళెంకు చెందిన శ్రీనివాసులు అనే రాయుడు సోదరి కీర్తన శ్రీకాళహస్తి డియస్‌పి నరసింహామూర్తికి గురువారం ఫిర్యాదు చేసారు. తన తమ్ముడి హత్యకు సుధీర్‌రెడ్డికి సంబంధం ఏమిటి? ఆయనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసారు. తమకు వినూత కోటకు చెందిన మనుషులు రూ.30లక్షలు ఇస్తామని ఆశ చూపుతున్నారని కానీ తాము అంగీకరించలేదని కీర్తన వివరించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తాము తమ ఆవేదనను మీడియాకు విన్న విస్తున్నామని కానీ దానిని యథాతథంగా ప్రకటించాలి కానీ దానిని వక్రీకరించి చూపటం దారుణమ న్నారు. అక్రమ సంబంధాల గురించి చిలవలు పలవలు చేస్తూ చూపటం దారుణమన్నారు. ఇందుకు ఆధారాలున్నాయా? అని ప్రశ్నించారు. తన తమ్ముడు రాయుడు తప్పు చేసి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మేము మందలించి ఉంటాము. అంతేకాని చంపే అధికారం ఎవరిచ్చారు. చంపేసి తమ తప్పులను కప్పి పుచ్చుకొనుటకు తమకు డబ్బు ఆశ చూపుతున్నారని ఆమె ఆరోపించారు. ప్రతి చిన్న విషయానికి స్పందించే జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనం వహించారని ఆమె ప్రశ్నించింది. ఒక సారి ఆయనతో మాట్లాడే అవకాశం కల్పించాలని కీర్తన కోరారు. తమకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్‌చేసారు. ఈ సంఘటనలతో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. తాము రాజకీయాల జోలికి వెళ్ళటం లేదని న్యాయం జరగాలని కోరుతున్నట్లు తెలిపారు.

## దేశంలోనే అత్యుత్తమ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి స్విమ్స్

- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



తిరుపతి హెల్త్, జులై 17 ప్రభాతవార్త : దేశంలోనే అత్యుత్తమ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి స్విమ్స్ అని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. స్విమ్స్‌లో గురువారం అత్యాధునిక ఎం.ఆర్.ఐ సిటీ స్కానంలను చైర్మన్ ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు స్విమ్స్‌ను స్వర్గీయ ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. స్విమ్స్‌ను దేశంలోనే నెం.1 వైద్య సేవా సంస్థగా తీర్చిదిద్దేందుకు టీటీడీ అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. స్విమ్స్ అభివృద్ధికి ఏడాదికి రూ. 140 కోట్లు మంజూరు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఐఓసీఎల్ సహకారంతో రూ. 22.01 కోట్ల విలువైన వైద్య యంత్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ శాఖ మంత్రి హరిదీప్ సింగ్, ఐఓసీఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ సతీష్‌కుమార్, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్ స్విమ్స్ గొప్పతనాన్ని గురించి వివరించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్‌ను ఐఓసీఎల్ ప్రతినిధులను స్విమ్స్ డైరెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్, బోర్డు సభ్యులు డాలర్ దివాకర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హెచ్‌ఆర్) ముఖేష్, రాజన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, రేడియోలజీ విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి, ఐఓసీఎల్ ప్రతినిధులు దత్తాత్రేయ, బద్రినాథ్, ప్రముఖులు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నీరజ నియామకం



గూడూరు, జులై 17 ప్రభాతవార్త: వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చిల్లకూరు నీరజని నియమించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రముఖ పరిశ్రమ కవిత, కొండేపాటి గంగా ప్రసాద్, గుడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆశీస్సులతో గూడూరు ఏఎంసి చైర్మన్‌గా రావడం సంతోషదాయకమన్నారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏఎంసీ పరిధిలో ఉన్నటువంటి తెలుగు తమ్ముళ్ల బాణాసంచాలతో సంబరాలు జరుపుకున్నారు.

టిడిపికి అంటుకున్న ఇసుక మరకను వైసిపికి అంటకడుతున్నారు

## వైసిపి కౌన్సిలర్ అరెస్ట్‌పై రోజా ఆగ్రహం




పుత్తూరు, జూలై 17 ప్రభాతవార్త : కొన్ని రోజుల క్రితం నగరిలో పోలీసులకు పట్టుబడిన ఇసుక స్మగ్లింగ్ కేసులో వైసిపి కౌన్సిలర్లు బి.డి.భాస్కర్, బిలాల్‌ను అరెస్ట్ చేయడంపై మాజీ మంత్రి ఆర్.కె.రోజా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టులో హాజరు పరిచేందుకు నిందితులను నగరి పోలీసులు పుత్తూరు కోర్టుకు తీసుకువచ్చారు. వీరికి సంఘీభావంగా ఆమె పుత్తూరు కోర్టు వద్దకు వచ్చిన సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ఇసుక స్మగ్లింగ్ కేసులో టిడిపికి చెందిన వ్యక్తులు అరెస్ట్ అయ్యారని... ఆ స్మగ్లింగ్ మరకను వైసిపికి అంటగట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే ఎటువంటి ఆధారాలు లేకుండా తమ పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లను అరెస్ట్ చేశారని ఆరోపించారు. ఇసుక, బియ్యం స్మగ్లింగ్‌లో దొరికిన వారు ఎమ్మెల్యే అనుచరులని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు వైసిపి సోషల్ మీడియా వారిని పోలీసులు వేధిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అధికారం టిడిపి చేతిలో వుంటే రాజంపేట నుంచి నగరి మీదుగా వైసిపి నాయకులు ఏ విధంగా ఇసుక అక్రమ రవాణా చేస్తారని ప్రశ్నించారు. తప్పు ఒకరు చేస్తే వేరొకరిపై కేసులు పెట్టడం రెడ్ బుక్ రాజ్యాంగం వల్లే సాధ్యమవుతుందన్నారు. పదవుల కోసం కాదు, ప్రశ్నించడానికే వచ్చానని చెప్పుకుంటున్న పవన్‌కల్యాణ్ ప్రశ్నించడమే మానుకున్నారన్నారు.

## వ్యర్థరహిత రైల్వేస్టేషన్‌గా తిరుపతి



తిరుపతి రవాణా, జూలై 17ప్రభాతవార్త: తిరుపతి రైల్వేస్టేషన్‌ను వ్యర్థరహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని స్టేషన్ కన్సల్టేషన్ కమిటీ నిర్ణయించింది. గురువారం ఉదయం తిరుపతి రైల్వేస్టేషన్ మేనేజర్ చిన్నప్పరెడ్డి అధ్యక్షతన రైల్వే చీఫ్ ఆరోగ్యఅధికారి డాక్టర్ మురళీకృష్ణ, డివిజనల్ రైల్వే కమిటీ సభ్యుడు సాకం కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్‌బి హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్ బాబు, ఎన్.యువరాజులూ నాయుడు, సాకం జయప్రసాద్, కె.గిరిజ, ఎస్.నోముశంకర్, ఎస్.ముబారక్‌బాషా ,బి.సప్తగిరిరాజు సమావేశమయ్యారు. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో స్వచ్ఛస్టేషన్‌గా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

## రాజన్న ఫౌండేషన్‌కు అతి ప్రతిష్టాత్మక అవార్డు




రేణిగుంట జూలై 17 ప్రభాతవార్త : రేణిగుంట మండలం కరకంబాడి అమర రాజా కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో స్థాపించబడిన రాజన్న ఫౌండేషన్ మిషన్ కు వికసిత్ భారత్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పాత్ర 2025 భాగంగా గ్రామీణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి విభాగం నందు అతి ప్రతిష్టాత్మక సి.ఎస్.ఆర్ టైమ్స్ అవార్డు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి చేతుల మీదుగా న్యూ ఢిల్లీ నందు రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్ అందుకున్నారు. అవార్డు రాజన్న ఫౌండేషన్ దక్కించుకున్న సందర్భంగా రాజన్న ఫౌండేషన్ ఫౌండర్ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ తమ సంస్థలు, ముఖ్యంగా రాజన్న ఫౌండేషన్ ఎప్పుడు అవార్డుల కోసం పనిచేయడం లేదన్నారు. సంస్థ ద్వారా అటు గ్రామీణ ప్రాంత అభివృద్ధి, ఇటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, మరో ప్రక్క పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం కోసం కృషి చేస్తున్నామన్నారు. తాము చేస్తున్న సేవలు, కృషిని గుర్తించి ఎన్నో అవార్డులు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అవార్డు అనుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమర్ రాజా సంస్థల చైర్మన్ గల్లా జయదేవ్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం తమ నిబద్ధతకు నిదర్శనమన్నారు. అనేక రంగాలలో సేవలు అందిస్తున్నామని ఈ సేవలను నిరాటకంగా కొనసాగిస్తామన్నారు.

## పద్మావతి అమ్మవారి సేవలో తుడా చైర్మన్

తిరుచానూరు, జూలై 17 ప్రభాతవార్త : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, టిటిడి ఎక్స్ అఫీషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి, బీహార్‌కు చెందిన ప్రీతం స్వామీజీతో కలిసి దర్శించుకున్నారు. వీరికి ఆలయం వద్ద ఏఈఓ దేవరాజులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లను చేశారు. వీరు అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆశీర్వాద మండపం వద్ద ఆలయ అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుపరింటెండెంట్ రమేష్ పాల్గొన్నారు.